# "రాజకీయాల్లోకి రావాలనుకొంటే నేను తీసే సినిమా చూడనేవద్దు!"

"రాజకీయాలలో ప్రవేశించా లని ఉబలాట పడేవారు ఈ చిత్రం చూస్తే ఆ ఉద్దేశ్యాన్ని మానుకుంటారు. అంత శక్తివంతమైన ఇతి వృత్తం," అన్నారు. ఎస్. గోపాలరెడ్డి. ఈయన నిర్మించే "రథయాత్ర" చిత్రంలో రాజశేఖర్, రోజా, దగ్గుబాటి రాజా, అంజా అరవింద్, కాస్ట్యూమ్ కృష్ణ, తనికెళ్ళ భరణి, సంగీత, అశోకకుమార్, ముక్కు, వెంకటేశ్వరరావు వగైరా తారాగణం. మాటలు: గణేష్ పాత్రో. సంగీతం: విద్యాసాగర్. "డిసెంబర్ 25కి షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు డైరెక్టర్ కోడి రామకృష్ణ.

## "కార్మేడ్" డిసెంబర్‌లో

డాక్టర్ ప్రభాకరరెడ్డి దర్శకత్వం వహించిన చివరి చిత్రం "కార్మేడ్"; నవంబర్ 25 రాత్రి ఆ చిత్రం రీ రికార్డింగును పూర్తి చేసి ఇంటికొచ్చి విశ్రమించా రాయన; ఆ నిద్రలోనే దివంగతు లయ్యారు; తిరిగి లేవలేదు. భాను చందర్ హీరోగా నటించిన ఈ చిత్రం డిసెంబర్ మాసంలో విడుదలవు తుంది.

## డాక్టర్ ప్రభాకరరెడ్డి ఆకస్మిక మరణం

నటుడు, కథకుడు, నిర్మాత, దర్శకుడు డాక్టర్ ఎం. ప్రభాకరరెడ్డి నవంబరు 26 ఉదయం ఎనిమిదింబావుకి హృద్రోగంతో హైదరాబాద్‌లో హఠాత్తుగా మరణించారు. 470 చిత్రాలలో నటించి, 27చిత్రాలు నిర్మించిన ఈయన "పల్లె పిలిచింది, యువతరం కదిలింది", చిత్రాలలో నటుడుగా నంది అవార్డు అందుకున్నారు. వయసు 63. భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి వెంటనే ప్రభాకర రెడ్డి గృహానికి వెళ్లి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## బొమ్మలబాపు

బాపు న్యాయ శాస్త్రంలో పట్టభద్రుడు. ఆయనకు చిత్ర లేఖనం హాబీ అయితే, చిత్ర దర్శకత్వం వృత్తి. తొలుత బొంబాయిలోనే జె.జె.స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో చిత్ర లేఖనాన్ని వాణిజ్య పరంగా అభ్యసించాలను కున్నారు. కాని, అడ్వకేట్ అయిన ఆయన తండ్రిగారు "ముందు ఒక వారం రోజుల పాటు లా కాలేజీకి వెళ్లి చూడు. నచ్చకపోతే ఆ తర్వాత ఆర్ట్స్ స్కూల్లో చేరొచ్చు అని సలహా ఇచ్చారు. బాపు లా కాలేజ్‌లో చేరిన కొంత కాలానికి తండ్రి పరమ పదించారు. "నాన్న గారి కోర్కె తీర్చడం కోసం లా చదివాను. నా ఆశయం మేరకు బొమ్మలు", అంటారు బాపు.

# సుహాసినికి కమల్ అనునయం!

సుహాసిని నటించిన చిత్రాలు ఎన్ని చూసినా ఆమె బాబాయ్ కమలహాసన్ ఒక్కసారైనా మెచ్చుకో లేదట. కాని ఆ మధ్య ఒక తమిళ చిత్రంలో స్టంట్ సీన్‌లో నటిస్తున్నప్పుడు అజాగ్రత్త మూలంగా ఆమెకు దెబ్బలు తగిలాయి. ఆమె చేతికి కట్టుతో ఉండగా చూసిన కమలహాసన్ "నీకు నేను ఇంతటి వాడినవ డానికి ముందు ఇలాంటి దెబ్బలు ఎన్నో తిన్నాను" అన్నాడట ఓదార్పుగా. ఆ మాటే తనకు పెద్ద మెచ్చుకోలుగా సంబర పడిపోతూ వుందా నటి. కమల్‌కు

**విడాకులిచ్చేసినా తొలిభార్యకింకా ప్రేమ తగ్గలేదు!**

- విడాకు లిచ్చిన మొదటి భార్య మద్రాసుకు ఎప్పుడొచ్చినా సుహాసిని ఇంట్లో దిగుతుంది; ఇంటికి రాగానే ఆమె అడిగే మొదటి ప్రశ్న – "మా బాబాయ్ కులాసాగా వున్నారా?" అని



కళ్యాణప్రాప్తిరస్తు చిత్రంలో కావ్య, వంశీ

## "రుక్మిణీ కళ్యాణం"

రవిరాజా పినిశెట్టి దర్శకత్వంలో తయారయ్యే "రుక్మిణీ కళ్యాణం" చిత్రంలో వినీత్ సరసన నటి మంజుల కుమార్తె ప్రీతి నాయిక.

## వినోద్‌కుమార్ వివాహం

వేదితా శెట్టి అనే మంగుళూరు వనితతో వినోద్‌కుమార్ కళ్యాణం ఫిబ్రవరి 26న జరగబోతూంది.

## క్రూర జంతువుతో తొలి నటి

తెలుగు చిత్రంలో మొట్టమొదటి సారిగా క్రూర మృగంతో నటించిన తార ఎవరో తెలుసా? కన్నాంబ. 1940 లో తయారైన "చండిక" చిత్రంలో ఆమె చిరుతపులితో నటించింది. ఆ పులికి నోరు కుట్టేసి, షూటింగ్ జరపాలను కున్నారు. "పాపం! దాని నోరు కుట్టేయకండి. చాలా బాధ పడుతుంది. ఒక రెండు రోజులాగి షూటింగును పెట్టుకోండి." అని కన్నాంబ కోరింది. మర్నాటి ఉదయం ఆమె ఆ పులి బోను దగ్గరికి వెళ్లి స్వయంగా మాంసాహారం అందించింది. ప్రక్క రోజు పులిని బోనులోంచి బయటకు తెప్పించి, మేత

కొరవ 11 పేజీలో

ఏ కోణం నుంచి చూసినా దర్శకుడి సత్తా కన్పించడం లేదు!

# అమ్మా! దుర్గమ్మ!

**చిత్రసమీక్ష**

**గ్రిద్దలూరు గోపాలరావు**

దేవతలను, వారి మహత్యాలను, క్షుద్ర శక్తులను మూఢ నమ్మకాలను, మంత్ర తంత్రాలను ఆధారంగా చేసుకొని, సాయి ప్రకాష్ కథ వ్రాసి, స్క్రీన్ ప్లే కూర్చి, దర్శకత్వం వహించి "అమ్మా దుర్గమ్మ" చిత్రాన్ని రూపొందించాడు. చిత్రం సగం వరకు రెండు కుటుంబాల వ్యవహారాలు, ఆ కుటుంబాలకు సంబంధించిన అబ్బాయి అమ్మాయి ప్రేమ కలాపాలతో నిండిపోతుంది. ఆ తర్వాత దుర్గమ్మ మహత్తు జొరబడు తుంది.

శంకర్ (శశికుమార్) అమెరికాలో పెరిగి పెద్ద వాడై ఇండియాకు తిరిగొచ్చి తన తాత (నర్రా), అవ్వ ( డబ్బింగ్ జానకి)కు చెందిన పొలాల్లో వున్న ఇంట్లో మకాం పెట్టాడు. తన మరదలు గౌరిని (ఊహ) ప్రేమిస్తాడు. పెళ్లి చేసుకుంటానని మాటిస్తాడు. శంకర్ తల్లి (వై.విజయ) తండ్రి (ప్రసాద్‌బాబు) ఈ పెళ్లికి అంగీకరించరు. ఉన్నట్లుండి వీరభద్రుడు (రంగనాథ్) శివశక్తి (రాంరెడ్డి) అనే ఇద్దరు మంత్రగాళ్ళు ఈ వ్యవహారంలోకి ప్రవేశిస్తారు. వీరభద్రుడు మంచి మంత్రగాడు; శివశక్తి చెడ్డ మంత్రగాడు. వీరభద్రుడు గౌరి వైపు నిలచి, గౌరి పెళ్లి శంకర్‌తో జరిపించాలని ప్రయత్నిస్తాడు. అలా జరగకూడదని శివశక్తి వారికి వ్యతిరేకంగా నిలుస్తాడు. ఈ విషయంలో ఇద్దరు మంత్రగాళ్ళ మధ్య క్షుద్రమంత్రాలతో యుద్ధం సాగుతుంది. శివశక్తి తన కూతుర్ని శంకర్ కిచ్చి పెళ్లి చెయ్యాలని ప్రయత్నిస్తాడు. శివశక్తి కూతురు దెయ్యమై శంకర్‌ను ఆవహిస్తుంది. శంకర్‌ను పెళ్లి చేసుకోవాలన్న గౌరిని

కొరవ 11 పేజీలో




# ద్వితీయ వర్ధంతి

మా అభివృద్ధికి కారకురాలు

## గున్నంరెడ్డి సరోజనమ్మ గారు

పరమపదించి 4.12.96తేదికి 2 సంవత్సరాలు పూర్తయ్యాయి.
ద్వితీయ వర్ధంతి సందర్భంలో వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

| కుమారులు | కోడళ్ళ |
|---|---|
| డా. జి. కొండారెడ్డి | పద్మావతమ్మ |
| దంతవైద్యులు | |
| జి.రఘురామిరెడ్డి | శ్రీనివాసమ్మ |

మనుమలు - మనుమరాండ్రు
హరికిశోర్‌రెడ్డి, కృష్ణకిశోర్‌రెడ్డి (U.S.A.), మదన్‌మోహన్ రెడ్డి,
డాక్టర్ ఎర్రంరెడ్డి ప్రసాదరెడ్డి, మమత.



తుఫాన్ బాధితుల కోసం తమ ఫ్యాక్టరీ తరఫున కలెక్టర్ సొంబశివరావుకు లక్ష రూపాయల విరాళమందిస్తున్న పామోలిన్ పరిశ్రమ అధినేత జెఎస్ రెడ్డి

## పామాయిల్

5 పేజీ కొరవ

ప్రారంభించారు. అదిప్పుడు కోతకు వచ్చేసింది. ఈ ఐదేళ్లుగా ఈ తోటల పట్ల రైతులలో చైతన్యం కల్గించ డానికి, విశ్వాసం ఏర్పరచ డానికి చాలా కృషి చేశారు.

నెల్లూరు వాతావరణ పరిస్థితులకు, నేల స్వభావానికి పామోలిన్ అనువైన రకమని నిరూపించారు. మొదట్లో అధికారులకే నమ్మకం లేదు. తుఫాన్లకు తట్టుకో లేదనే భయం వుండింది. కేరళ తప్ప ఇక్కడ పెరగదని, పెరిగినా దిగుబడి రాదని వదంతులు వ్యాపించి వుండినాయి. అవన్నీ వట్టి మాటలేనని రుజువై పోయిందిప్పుడు!

రైతులకు, ముఖ్యంగా మెట్ట రైతులకు విశేషమైన లాభాల నిచ్చే తోటగా దీన్ని నమ్మవచ్చు. నీటి అవసరం తక్కువ. పెద్దగా తెగుళ్లు లేవు. ఒకసారి పంట మొదలైతే – కనీసం పాతికేళ్లు బ్యాంకు ఫిక్సెడ్ డిపాజిట్ నుంచి వడ్డీ తీసుకున్నంత నమ్మకంగా, సులభంగా ఏటా దిగుబడి వస్తుంది. నూనె ధర పెరిగే కొద్దీ – రైతుకు లాభం పెరుగుతుందే తప్ప తగ్గదు. కూలీల అవసరం తక్కువ. ఇన్ని లాభాలున్నాయి దీనిలో. మామిడి, కొబ్బరి తోటల కంటే రాబడి ఎక్కువ.

ఫ్యాక్టరీ తరఫున రైతులకు చాలా సౌకర్యాలు కల్పిస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల నుంచి స్పెషల్ హైబ్రిడ్ విత్తనం తెప్పించి, నర్సరీ పెంచారు. నర్సరీలో లక్షా 50 వేల మొక్కలు రెడీగా వున్నాయి. ఒక్కో మొక్క ధర రూ 40లు; కాని, సబ్సిడీ పోను రైతులు రూ 10లకే [illegible] మొక్క నాటడంతో మొదలు పెట్టి, పంట కోతకు వచ్చే వరకు వ్యవసాయ సలహాలు ఫ్యాక్టరీయే ఉచితంగా ఇస్తుంది. ఏ సమస్య వచ్చినా నిపుణులు రెడీగా వుంటారు. కోసిన పంటను ఫ్యాక్టరీకి తోలుకొనే బాధ్యత కూడా వారిదే! అందువల్ల 24 గంటల వ్యవధి భయం వుండదు.

చాలినంత విస్తీర్ణంలో తోటల పెంపకం ప్రారంభం కాకపోయినా ఫ్యాక్టరీ కట్టడానికి కారణం – రైతులకు నమ్మకం కల్గించడమే! కనీసం మూడేళ్లు వీరు ఫ్యాక్టరీని ఖాళీగా పెట్టుకోవాలి. ఆ నష్టానికి సిద్ధపడి ఫ్యాక్టరీ ప్రారంభించారు.

రైతులు ముందుకు వచ్చి, పామోలిన్ తోటల పెంపకం చేపడితే – సాహసించి వ్యవ సాయాధార పరిశ్రమ ప్రారంభించిన వీరు, రైతులు – లాభాలార్జించ గల్గుతారు. ప్రయత్నించి చూడండి!

## రాపూరు

5వ పేజీ కొరవ

సిఫార్సు చేయబడిన హైబ్రిడ్: ఎపిఎస్‌హెచ్ 11, బిఎస్‌హెచ్ - 1, ఎంఎస్ఎఫ్‌హెచ్ - 8 రకాలు; ఎకరానికి మామూలు వంగడాలైతే 3 నుండి 5 కిలోల విత్తనం కావాలి. హైబ్రిడ్ రకాలైతే ఎకరానికి 2 1/2 కిలోలు [illegible] ఎకరానికి 44వేల మొక్కలు, వరుసల మధ్య 45 సెం.మీ; మొక్కల మధ్య 20 సెం.మీ స్థలం ఉండాలి. మిగిలిన సమాచారం సమీపంలోని వ్యవసాయ [illegible]

## 50ఏళ్లక్రితం

3వ పేజీ కొరవ

### నెల్లూరు ముచ్చట్లు
### 5గురు ఏట్లో మునిగి పోయిరి

28తేది స్వర్ణ ముఖి సమీపాన పారుతుండే మామిడి కాలువలో ఊనుగుంట పాళెం వద్ద కాపులూరు వాస్తవ్యుడు అప్పోడి రామయ్య శెట్టి కాలువను దాటబోయి మునిగి పోయెను.

సూళ్లూరు పేట వద్ద కాళంగి నదిలో కాళహస్తి వద్ద కనమనంబేడు వద్ద ఒక సిద్ధాంతిని దాటించ బోయిన నలుగురు మనుష్యులున్నూ మునిగి పోయిరి.

***

నెల్లూరు జిల్లా జమీన్‌రైతు మహాసభ జనవరి 1తేదికి వాయిదా పడింది. రంగాగారి ఉత్తరం వచ్చిన వెనక 1తేదిగాని, లేక ఒకటి రెండు రోజులు ముందు వెనకా ఉంటుందనే విషయం నిర్ధారణ అవుతుంది.

### వర్షం

నవంబరు 15తేది నుండి ఈ దినం వరకు ధారాపాతంగా వర్షం కురుస్తున్నది. చాలా గ్రామాల చెరువులు [illegible] రాలేదు. [illegible] ఒకటి [illegible] 24 [illegible] పోయ్యేట్లుంది. ఈ దినానికి గూడా వర్షం తెరిపి ఇవ్వలేదు.

### పల్లెటూళ్లు

#### ఊనుగుంటపాళెం

ఊళ్లో దొడ్డిలేదు. బందెకు రసీదులేదు. అడగడానికి నోరు లేదు

-అల్లాహో

#### లేగుంటపాడు

పెద్దమిద్దె గోడ నీడన కోడిదూడ బారుకొన్నది. తెలిసిన సంగతే

-వడ్లకొట్టు

#### రాపూరు

చుట్టు పక్కల పల్లెల్లో యిక్కడ గోశాలకు డాక్టరు చందాలు వసూలు చేస్తున్నారట. అయితే రసీదు లిస్తున్నారా?

***

సోమరాజుపల్లె నారపనాయుడు గారి ఆరాధన 12తేది జరుగును.

-శిష్యుడు

***

#### కలుజువ్వలపాడు

ఆ కూలి అది అంద్రుల కొంపలకు పొయ్యే దారికడ్డం ధనికులు కట్టవేసి నీరు నింపి ఇబ్బంది పెట్టవచ్చా?





# ఉత్తర క్రియలు

మా మాతామహి (అవ్వగారైన)

## అల్లంపాటి కృష్ణవేణమ్మగారు

తే29-11-96ది శుక్రవారం స్వర్గస్థురాలైనారు.

**తే10-12-96ది మంగళవారం నిలుపు,**
**తే11-12-96ది బుధవారం పెద్దకర్మ,**

అల్లూరులోని మా స్వగృహమునందు జరుగును.
కావున తెలియజేయడమైనది.

ఆమె ఆత్మశాంతికై ప్రార్థిస్తూ.....
కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి
కాటంరెడ్డి శివప్రియ
కాటంరెడ్డి దీప్తి
కాటంరెడ్డి విక్రమ్ ఆదిత్య

ROOPA ADS, Ph:23488


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore